చీకటి పడుతోంది. అతను వరండాలో వాలు కుర్చీలో పడుకుని వార్తాపత్రిక చదువుకుంటున్నాడు. స్థానికంగా వెలువడే ఆ పేపరులో శిరీష నృత్య ప్రదర్శన గురించి ఎవరో రాశారు.

లోపలి నుంచి మధురమైన సంగీతం.

గాలి అలలలా మృదువుగా అంతలోనే సముద్ర కెరటాలులా బలంగా. తంబురా శ్రుతి ఆ కంఠానికి మేళవిస్తోంది.

కామేశ్వరరావు పేపరు చదువుతూ గానం వింటున్నాడు.




ఊహు సంగీతం వింటూ పేపరు చదువుతున్నాడు.

అతనికి –

ఆ సంగీతమంటే ఆరాధన, ప్రేమ, పిచ్చి.

అతనికి –

సరస్వతంటే ప్రాణం. ఆ సంగీతం ముందు అతను అన్నీ మరచిపోతాడు. వెన్నెల్లా ఇంద్రధనుస్సులా ఎన్నటికీ విసుగు రానిదది.

ఆమె త్యాగరాయకృతి అలాపిస్తోంది.

క్షణాలూ నిముషాలూ సంగీతాత్మకంగా గడుస్తున్నాయి.

గాయనిది ధ్యానం. శ్రోతది తాదాత్మ్యం. అతనిదీ ఆమెది కూడా సంగీత వివశత్వం.

❊ ❊ ❊

"అంకుల్!"

అతను స్పందించకపోవడంతో యీసారి మరింత గట్టిగా "అంకుల్" అంది.

కామేశ్వర్రావు తుళ్ళిపడి పేపరులోంచీ, సంగీతం లోంచీ బయటపడి చూశాడు.

చక్రి స్నేహితుడు.

"ఏమిటి?" అన్నట్లు చూశాడు.

"మరే చక్రధర్"

"ఊ చక్రధర్ ఏం చేశాడు?"

అంతలో –

లోపలి నుంచి సంగీతం ఆగిపోయింది.

టిక్ టిక్ టిక్ టిక్

సరస్వతి వచ్చింది.

అతన్ని చూసి "ఎందుకలా కంగారుపడుతున్నావ్? ఏమైంది?" అడిగింది ఆత్రంగా.

ఆమె మాట కూడా మధుర రాగమే.

"మరే అంటీ ఇవాళ శిరీషకి సన్మానం జరుగుతోంది కదా!"

"ఔను. అనుకోని అవాంతరం రాబట్టి కానీ లేకపోతే మేమూ ఆ సభకి వచ్చేవాళ్ళమే"

"సన్మానానికి ముందు ఆమె ఒక అతి చక్కని ఐటమ్ చేసి చూపించారు. మయూర ఖేరిట ఆ నాట్యం పేరు. అబ్బ శిరీషగారెంత బాగా చేశారో చెప్పవేం ఆంటి"

"శిరీష చక్కని నాట్యకారిణి ప్రసన్నా"

"ఆ వేషం. నృత్యం. అత్యద్భుతం. ప్రేక్షకులు తమని తామే మరిచిపోయారు. ఆమెనెలా అభినందించాలో అర్థం కాలేదెవరికీ. నాట్యమయూరి బిరుదూ, సన్మానమూ చేశారు కానీ.."

"కళాకారిణికవి సహజమే.."

"కానీ అన్నింటి కంటే అత్యద్భుతమైన అభినందన తెలియజేసింది చక్రీయే. మన చక్రీయే. అందరూ శిరీషతో సహా అదే అన్నారు. బిరుదు సన్మానం పర్సు అన్నిటికంటే విలువైనది చక్రి అభినందనే అని."

"చక్రి ఎలా అభినందించాడు ప్రసన్నా?" అడిగింది సరస్వతి.

"బ్లేడుతో తన చూపుడు వేలు కోసుకుని, ఆ రక్తంతో ఆమె నాట్యం చేసిన పాదాలకు పారాణి పూసి"

"ఆ!"

"చక్రి అదంతా చేసి స్పృహ తప్పిపోయాడు. హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. నిజానికి కంగారు పడవలసిందేమీ లేదు. కానీ ఎందుకేనా మంచిదని మీకు చెప్పడానికి వచ్చాను. ఏం ఫరవాలేదని డాక్టర్ చెప్పాడు. నేను సభాస్థలికి వెళ్ళాలి" అంటూ వేగంగా వెళ్ళిపోయాడు.


సరస్వతి ఎలా ఉన్నది, విన్నది అలాగే నిలబడిపోయింది.

ఆమె కళ్ళ వెంట నీళ్ళు.

ఆమె కను రెప్పల వెనక.. మనో నేత్రం ముందు, కదులుతున్న ఊహా దృశ్య శకలాలు. వేదిక సర్వాంగసుందరంగా అచ్చంగా మయూరంలాగే ఆహార్యం ధరించిన శిరీష. దీపాలు తగ్గిపోతూ.. కారుమబ్బులా వరించినట్లు పలుచని చీకటి. వర్షం ముందరి గాలులు చెట్ల కొమ్మలూ ఆకులూ గాలికి చేస్తున్న సవ్వడులు నేపథ్యంలోంచి నిశ్శబ్దంలోంచి ఒక్కసారి ఠంగుమన్న ఘటం ఆమె పాదం కదలిక. గజ్జెల గలగల గాలి సవ్వడికి తోడవుతూ. ఇక ఆమె శిరీష కాదని. మేఘబాల. వనమయూరం. అద్భుతమైన కదలికలు. మెరుపులలాగే.. అమోఘమైన భంగిమలు. తెర ముందు రంగు రంగుల వెలుగు జిలుగుల మెరుపులు. తెర వెనుక ఉరుముల, పిడుగుల నాదాలు గాలి హోరు. అది వేదిక కాదు. మరో ప్రపంచం.. ప్రేక్షకుల మీద ఇంద్రజాలం. వేదిక మీద హోరున వర్షం. తెర ఒక అపూర్వ నృత్య సన్నివేశానికి ముగింపు. ప్రేక్షకులలో భావోద్వేగం. ఆ కళాకారిణి పట్ల ఎనలేని అభిమానం. గౌరవం. ఆరాధన. తమ మనసునెలా తెలియజేయాలామెకి?

ఆ ప్రేక్షకులతో చక్రి.

ఇరవయ్యేళ్ళ ఒరుసుకు వారే యౌవనం.



## మొన్న కరీనా...ఇప్పుడు త్రిష!

సెల్‌ఫోన్ కెమెరాలు పెరిగిపోతుండడంతో తమ ప్రైవేట్ జీవితానికి భంగం కలుగుతోందంటూ మొర పెట్టుకుంటున్నారు సినీరంగం వారు. కరీనా, షహీద్‌ల వ్యవహారం మరిచిపోకముందే, త్రిష బాత్రూమ్‌లో వున్నప్పటి ఫోటోలు ఇంటర్నెట్‌లో వెలిశాయి. ఆ వ్యక్తులెవరో పట్టుకోవాలంటూ మొదట పోలీసులకి ఫిర్యాదు చేసిన త్రిషా, ఆ తర్వాత ఫోటోలు తనవి కాదని, కంప్యూటర్ పరిజ్ఞానంతో సృష్టించినవని ఆ తర్వాత కొట్టి పారేసింది.

అతని రక్తంలో అపరిమితమైన భావుకత.

అతని వంశంలో ఎనలేని కళారాధన.

కళాకారిణిని అభినందించేవరకూ నిలువనీయని ప్రశంసా ఆరాధనా.

అద్భుత కళాకారిణికందించే అభినందన అపురూపంగా ఉండాలి. ఎలా?

డబ్బు? ఛీ

మాట? ఉహూ

అభినందనలో గాఢమైన తన మనసంతా ఉండాలి. ఇంకొకరి దారిలో కాకుండా.

హఠాత్తుగా స్ఫురించిన ఆలోచన.

వేలు కోసుకొని ఆ రక్తంతో ఆ నాట్యకారిణి పాదాలకి లత్తుక... పారాణి. అంతా రాగ రంజిమ.. రక్తమయం.

రక్తం సంజ వెలుగులాంటి రక్తం. ఉదయ భానుడి లాంటి రక్తమండలం.

"చక్రీ!" అరిచింది సరస్వతి.

తన కర్రకాలు కొట్టుకుంటూనే రెండు మూడంగల్లో ఆమెని చేరాడు కామేశ్వర్రావ్. ఆమెను పడిపోకుండా పట్టుకున్నాడు.

మెల్లగా కూర్చోబెట్టాడు. 'సరస్వతీ!'

"ఊ"

"ఏమైందని?"

"...."

"చక్రి ఎవరి కొడుకు?" నవ్వుతూ అడిగాడు. "మన కొడుకు కాదూ?" దృష్టి దింపుకుంటూంటే అప్పుడు కంటపడ్డాయవి.

కర్రకాళ్ళు. రెండు జతల కర్ర కాళ్ళు.

ఆమె మెదడులో కదలాడుతున్న గతం.

అతని వేపు చూసింది.

అతను నవ్వుతూనే ఆమెను దగ్గరగా తీసుకున్నాడు.

అ కర్రకాళ్ళ జంట ఆ యిద్దరినీ ఒకనాటి కథలోకి నడిపించాయి.

❊ ❊ ❊

"అద్భుతం అమోఘం ఎంత బాగా పాడారు"

ఆమెకా పొగడ్తలు ఆనందం కలిగించలేదు. నిజానికి కొంచెం చికాకే కలిగించాయేమో.

ఔను.

ప్రశంసలు. మొదటిసారి చాలా బాగుంటాయి, వినడానికి. కానీ తరచుగా వింటూంటే వాటి తారళ్యం తగ్గిపోతుంది.

రెండు గంటల పాటు కచేరీ చేసి అలసి

## పుస్తకాలు

### రాచబాట
(శతకము)


రచన 'బాల బాంధవ' గంగరాజు మోహనరావు

పుటలు : 20

వెల : రూ. 5/-

ప్రతులకు :

రచయిత, నెం. 23, క్రిష్ణన్ కోయిల్ వీధి, తిరునిండ్రవూరు - 602 024, తమిళనాడు




గంగరాజు మోహనరావు ఈ శతకాన్ని రాచబాట గంగరాజు మాట అనే చివరి పాదాన్ని ప్రతి పద్యం చివర ముద్రించక పొదుపుతో కూడిన ఇందులోని ప్రతి పద్యమూ ఒక చక్కని రాచబాటే.

సరళమైన భాషలో చదువరులకు సులభంగా అర్థమయ్యే రీతిలో సాగుతుందీ శతకము.

'ఇది కుళ్ళిన సంఘం. వయసు మళ్ళిన సంఘం' అని సి.నా.రే అంటే, 'ఉన్నాడా, అసలున్నాడా? ఉంటే కళ్ళు మూసుకున్నాడా? ఈ లోకం కుళ్ళు చూడకున్నాడా?' యని మరో సామ్యవాది దేవుణ్ణే ప్రశ్నిస్తున్నాడు. ఇలా ఎందరెందరో సమాజములోని కుళ్ళును పలు విధాలుగా ఎండ కట్టారు. ఇంకా ఆ ప్రయత్నంలో కొనసాగుతున్నారు కూడా. ఆ కోవలోనే సాగుతుంది ఈ రచన కూడా.

కాబట్టి ఇందు మోహనరావు కూడా సమాజములోని చెడుగులను, లోటు పాట్లను, ప్రజలు ఎదుర్కొంటున్న, చవిచూస్తున్న సంఘటనలను చాలా చక్కగా తెలియ చేశారు.

'పచ్చనోట్లు జూపి పలుమార్లు ప్రార్థించి పంచలందు జేరి సంచి విప్పి లంచమిచ్చి నేడు లాగుదురీ ఓట్లు' అంటూ నోటును ఓటుగా మార్చుకొనే రాజకీయ నాయకుల నైజాన్ని తెలియజేస్తారు.

'పటము నొకటి దెచ్చి పరమాత్ముడని యెంచి పత్రి పూజ చేయ భక్తి రాదు. చిత్త శుద్ధితో చింతన చేయరా' అంటూ చిత్త శుద్ధి లేని శివపూజలేల యని వేమన చెప్పినదే మరలా మనకు గుర్తు చేస్తున్నారు రచయిత.

ఎందరెన్నివిధాలా ఎన్నిసార్లు చెప్పినా అన్యాయం, అక్రమం పాతుకుపోయిన ఈ సమాజములో ఇలాంటి రచనలు ఎంతైనా అవసరం. ఇలా సమాజములోని ఒక్కో సంఘటనను తన రచన ద్వారా మనకందించిన రచయిత కృషి అభినందనీయం.

సామాజిక స్పృహతో కూడిన ఈ రాచబాట సజ్జనులకు పూలబాట.

**- గుడిమెట్ల చెన్నయ్య**

---

గ్రీన్ రూమ్‌లోకి వచ్చి ఏకాంతంగా కొంచెం విశ్రాంతి తీసుకుందామనుకుంటే సరిగ్గా అప్పుడే పీకల మీదకి తయారైతే అదీ పదమూడోసారి.. ఎంత చీరాకుగా ఉంటుంది గాయనికి? అభినందనలకేనా హద్దు ఉండాలి కదా?

ఆ వేళ అతనితో తేల్చేసుకోవాలనిపించింది.

"ఈ ప్రశంసల వర్షం కురిపించడం. పదమూడోసారి" అంది చురక వేస్తున్నట్లు.

"అమృతం ఎంత తాగినా విసుగనిపించదు. అదేమోకానీ గానామృతం, మీ గానామృతం మాత్రం జీవితమంతా ఆస్వాదిస్తున్నా వొద్దనిపించదు" అంటూ కానుకలు టేబులు మీద పెట్టాడు.

"నేను సాధారణ గాయనిని మాత్రమే. పొట్టకూటి కోసం కచేరీలు చేసుకునేదాన్ని"

"వినయంకొద్దీ మీరలా అంటున్నారు. అదీకాక ఒక్కొక్కరికొక్కొక్కటి రుచి అయినట్లు.. నాకు మాత్రం ప్రపంచంలో మీ సంగీతమే సంగీతం. ఒక విషయం నమ్ముతారా?"

"ఏమిటి?"

"నేను మీ గానం మాత్రమే వింటాను. మరెవరిదీ.. అది ఎంత గొప్పదైనా.. ఆ కళాకారులెంత గొప్పవారైనా నాకు వినాలనిపించదు. కావాలంటే మీరొక్కసారి మా యింటికి రండి. మీ టేపులు తప్ప మరేమీ కనపడవు మా యింట్లో. బహుశా నేను మీ గానంతోనే తదాత్మ్యం చెందగలనేమో" అతని కంఠంలో ఎంతో చిత్తశుద్ధి.

"సరే అలాగే అనుకున్నా.. మీరు నా గానం విని ఊరుకోవచ్చుగా? ఇలా పనికట్టుకుని వచ్చి ప్రశంసించడమూ, కానుకల్విడమూ దేనికీ?"

"కృతజ్ఞత మానవ బలహీనత.. ఆరాధననీ అభిమానాన్నీ ప్రదర్శించకుండా నిగ్రహించుకోలేక పోవడం.. మీరెలాగేనా అనుకోవచ్చు సరస్వతిగారూ"

"మీరు ఏదో దాస్తున్నట్లు అనుమానంగా ఉంది. నిజం చెప్పండి. మీరెందుకిలా నా ప్రతి కచేరీకీ వస్తున్నారు ఎంత దూరంలో జరిగినా?" సూటిగా చూసిందామె. అతనిక నిజం దాచలేకపోయాడు.

"మనం కొంచెమైనా స్నేహితులమయ్యామనుకుని.. ఆ ధైర్యంతో నా మనసులోని కోరిక చెబుతున్నాను... మరోలా భావించకండేం.. సరస్వతిగారూ! నాకు మీ గానమంటే ప్రేమ. అందువల్ల మీరంటేనూ ప్రేమే"

ఒక్క క్షణం ఆమెకు ఆనందం కలిగింది. అంతలోనే కోపమూ వచ్చింది.

"ఆ ప్రేమకర్థమేమిటి? గమ్యమేమిటి?"

"తానిష్టపడేదాన్ని తనకే స్వంతం చేసుకోవాలనుకునే స్వార్థం మనిషికి సహజ గుణమనుకుంటాను. వెన్నెలనీ, ఇంద్రధనుస్సునీ తను స్వంతం చేసుకోలేని మనిషి కోయిలనీ చిలకనీ పంజరంలో బంధించుకుంటాడు. నాకు మీ సంగీతం పట్ల గల ప్రేమ, మిమ్మల్ని నా స్వంతం చేసుకోమని ప్రేరిపిస్తోంది. అంటే మిమ్మల్ని పెళ్ళిచేసుకోమని" ఎలాగో చెప్పాడు.

ఆమె ఒక్కసారి ఫక్కున నవ్వింది. అతను తెల్లబోయాడు.

"నేను మీకు తగనా?"

"నేనే మీకు తగనని. చూడండి. మీకు నా గురించేమీ తెలియదు. కానీ నాకు మీ గురించి కొంచెం తెలుసు. తెలుసుకున్నాను. మీరు అందమైనవారు. ఇది ఎవరో చెప్పక్కర్లేదు. ప్రత్యక్షంగానే చూస్తున్నాను. మీరు చదువుకున్నవారు, డబ్బున్నవారు. ఇక నా గురించి ..నేననాథాశ్రమంలో పెరిగినదాన్ని. నాకొక కాలు లేదు. అందమైనదాన్ని కాను. కొంచెం సంగీతం తప్ప నాకే విద్యా లేదు. ఆ సంగీతం కూడా పొట్టకూటికి వినియోగించుకుంటున్న దాన్ని.

అందుచేత మీకూ నాకూ హస్తిమ

శకాంతరం. మీరు నింగీ.. నేను నేలా.. దయచేసి మీరు నా గురించి ఎలాంటి ఆలోచనలూ ఆశలూ పెట్టుకోకండి. మిమ్మల్ని పెళ్ళిచేసుకుని మీ జీవితం నాశనం చెయ్య లేను. చెయ్యను. ఒక అవిటిదానితో కాపర మంటే ఆదర్శాలు వల్లించినట్లుండదు. పది మందిలోనూ తిరుగుతూ బతికే స్త్రీ సంసారాని కతక జాలదు. భార్యగా నేను న్యాయం చెయ్యలేను. దయచేసి మరెప్పుడూ నాకోసం రాకండి" అందామె. ఆ కఠినత్వం సహజ మైనదిగా అనిపించలేదు.

"సరే వెళ్తాను. కానీ మిమ్మల్ని మరొక్కసారి కలుసుకుందుకు మాత్రం అనుమతించండి" అంటూ లేచాడు తను. ఆమె కొంచెం ఆశ్చర్యపోయి "సరే అలాగే ఒక్కసారే" అంది. అతనామెనొక్కసారి చూసి వెళ్ళిపోయాడు.

❊ ❊ ❊

ఒక నెల గడిచాక ఆమె కచేరీ జరిగింది ఈసారి విశాఖపట్నంలో.

పాడుతున్నంతసేపూ ఆమె ప్రేక్షకులలో చూస్తూనే ఉంది. అతను కనిపిస్తాడేమో అని. కానీ అతనెక్కడా కనిపించలేదు. అన్యమన స్కంగానే కచేరి చేసి ఏదో తెలియని అసంతృ ప్తితో ఆమె గ్రీన్ రూమ్‌లోకి వచ్చింది.

అతనక్కడున్నాడు. ఆమె ఆశ్చర్యపోయింది. షాల్ కప్పుకుని కొత్త వేషంలో.

"శుభలేఖివ్వడానికి వచ్చారా?" తెచ్చిపెట్టు కున్న నవ్వుతో అడిగింది. ఫ్లాస్కులో టీ యిద్ద రికీ కప్పుల్లో పోసి.

"ఒక పేరు కాళీ ఉంది. అది నింపాలంటే మీరు ఊ అనాలి"

"ఏమిటి మీరనేది? పట్టువదలని విక్ర మార్కుడిలా ఇంకా అదేమాటా?"

"మాట అదే కానీ మనిషిలో తేడా" అంటూ టీ కప్పు తీసుకున్నాడు.

"అంటే?"

"ఇప్పుడు నేను నింగిని కాను"


ఆమెకతని మాట అర్థం కాలేదు.

అతనొక్కసారి తను కప్పుకున్న శాలువాను కొంచెం పక్కకి తొలిగించాడు. ఆమె కెవ్వున అరిచింది. "ఇది యిలా ఎందుకు జరిగింది?" భయంతో వణికిపోయింది. అతను నవ్వాడు. నింగి నేలని తాకాలని సరస్వతిగారూ! ఇప్పు డేనా నేను మీకు తగుదునా?"

ఆమె ఇంకా వణికిపోతూనే "కాలంతా తీసే శారు. అయ్యో! ఈ ప్రమాదం ఎలా సంభవిం చింది?" అని మళ్ళీ అడిగింది.

## ఫోన్ బిల్లు 3లక్షలు!

ప్రియాంకాచోప్రాకి ఇటీవల వచ్చిన ఫోన్ బిల్లు అక్షరాలా మూడు లక్షల రూపాయలట! ఎక్కువగా చేసిన కాల్స్ ఎవరివయ్యా అని ఆరాదీస్తే అక్షయ్‌కుమార్, హర్మాన్‌బావేజ్‌ల నెంబర్లే కనిపించాయట! ఈ విషయం ట్వింకిల్‌ఖన్నాకి తెలిస్తే ఎలా ఉంటుందో మరి!



అతను –

"దీనిని ప్రమాదం అనకూడదేమో. మార్గం ఏదైతేనేం? గమ్యం చేరుకోడం ప్రధానం. మీలాగే నాకు ఒక కాలు లేదు. ఉండదు. ఇక నన్ను అంగీకరించడానికి మీకు అభ్యంతరం లేకపోతే సంతోషమే. శుభలేఖలో నా పేరు పక్కన మీ పేరు వేయించడానికి అర్హత సంపా దించానా?" అన్నాడు.

జరిగింది నిజమే అని నమ్మలేక పోతోందామె. దుఃఖం ఆపుకోలేక పోతోంది. ఏమీకాని.. అడవి పువ్వులాంట.. అవిటిదైన తన కోసం, తన గానం కోసం తన మీద ప్రేమ కోసం.. ఆ ప్రేమని పెళ్ళిగా పరివర్తన చేసుకోవడం కోసం నిక్షేపంగా వున్న కాలుని కావాలని కోల్పోయి.. సమానత్వం సాధించాడా!

❊ ❊ ❊

కళని తీవ్రంగా ఆరాధించడంలో చక్రికి ఆయన పోలికే వచ్చిందా? జన్యు ప్రభావం కాబోలు.

"మనం ఒక్కసారి హాస్పిటల్‌కి వెళ్ళి అబ్బా యిని చూద్దాం" అని ఆమె ఆత్రుతపడుతూంటే, చక్రే వచ్చాడు. వీళ్ళు అడక్కుండానే "శిరీష చాలా బాగా నాట్యం చేసింది. ఎలా అభినందించాలో తెలియక" గొణిగాడు.

"అభినందించడంతో ఆగుతావా?" నవ్వాడు కామేశ్వరరావు. "మీ అమ్మ భయ పడుతోంది"

"కళని, కళాకారిణినీ విడిగా చూడగల జ్ఞానం నాకుంది. ఎందుకంటే మా అమ్మ ఒక కళాకారిణి, నాన్న ఒక రసికుడు. వీరికి పుట్టిన వాడిని కదా"

అంతలో శిరీషే వచ్చింది. "మీలాంటి కళాకారుల ఆశీస్సులు పొందాలని వచ్చాను" అంటూ వారికి నమస్కరించింది.

'అనుకోని అవాంతరం ఎదురుకాకపోతే మేమే నీ ప్రదర్శనకి వచ్చేవాళ్ళం" అంది సరస్వతి ఆమెని కౌగలించుకుంటూ.

"మీ అబ్బాయి అరుదైన అభినందనలు అందుకున్నాను. మీ ఆశీస్సులు కూడా అందుకున్నాను. ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని రోజు" అంది నాట్యకారిణి శిరీష, సెలవు తీసుకుంటూ. ❊

